నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం, 26 జనవరి, 2024 పేజీలు - 4

## పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..

మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి



వివరాలు 2లో

# ఇటుకబట్టీలకు.. రైతుబంధు



2లో

తెలంగాణ రైతుబంధు పంట పెట్టుబడి మద్దతు పథకం

- ప్రభుత్వ నిధులు మింగేస్తున్న నిర్వాహకులు..
- ఇటుక బట్టీలతో వాహనదారులకు ఇబ్బందులు..
- ఇష్టారాజ్యంగా కలప, నల్ల రేగడి తరలింపు...

ఇటుక బట్టీలకు రైతుబంధు ఇస్తున్న సంఘటన మహబూబాద్ జిల్లాలోని ఇటుక బట్టీల నిర్వహణ భూముల సర్వే నెంబర్లు ఆధారంగా వెలుగు చూస్తుంది. మహబూబాద్ జిల్లాలోని తొర్రూర్ డివిజన్లో ఇటుక బట్టీల నిర్వహణ పర్యావరణం పై పెను ప్రభావం చూపుతోంది. మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. మహబూబాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఇటుక బట్టిని ఏర్పాటు చేశారు. వీటినుంచి వచ్చే దుమ్ము ,ధూళితో మనిషి ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

*- తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 25*

## ఆలయాల్లో చోరీ
# నిందితుల అరెస్టు





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 25:** గతంలో తొర్రూర్ , దంతాలపల్లి, మరిపెడ మండలాల పరిధిలోని పలు గ్రామాల ఆలయాల్లో చోరీ జరిగినట్లు వెలుగులోకి రావడంతో సమాచారం అందుకున్న ఆయా మండలాల పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మిగతా2లో



## ఇసుక మాఫియాకు
# బ్రేకులేవి.?

- ఆఫీసర్ల సహకారంతోనే అక్రమ రవాణా
- ముజాహిద్ పురం గ్రామాల్లోని నిర్మానుష్య ప్రదేశాల్లో ఇసుక డంపులు
- పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారంతోనే అక్రమ రవాణా
- రాష్ డ్రైవింగ్‌తో పాదాచారులు, ప్రజలు బెంబేలు
- ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు ఉండవు, డ్రైవర్లకు లైసెన్సులు ఉండవు
- అయినప్పటికీ వారిపై చర్యలు ఉండవు

ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు తాహసిల్దార్ ఏర్పాటుచేసిన వీఆర్ఏలు ఇసుక అక్రమ రవాణా కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఇసుకను అక్రమమార్గంలో రవాణా చేయుటకు వారే మార్గాలు చూపిస్తున్నట్లు వ్యవహరించడం దురదృష్టకరం. పేరుకే గ్రామపంచాయతీ ముందు రెవెన్యూ కాపల పెట్టి భద్రత కల్పిస్తున్నామని సంకలు గుద్దుకోవడంతో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతుంది. ప్రభుత్వ ఆదాయానికి అడ్డుపడుతూ చర్యలు తీసుకోకుండా మొగ్గ చూపుతున్నది వీఆర్ఏ లేనని ప్రజలు వారిపై దుమ్మెత్తి పోస్తున్నారు. రెవెన్యూ అధికారులు ప్రాణాలిక బద్ధంగా ఇసుక అక్రమార్కులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి

*- తిరుమలాయపాలెం,ఫోకస్ న్యూస్*

వివరాలు 3లో

# ఆలయాల్లో చోరీ నిందితుల అరెస్టు

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ కేసును చేదించిన తొర్రూర్ పోలీసుల కథనం మేరకు నిందితులు నల్గొండ జిల్లా పరిసర గ్రామాలకు చెందిన వారిగా గుర్తించినట్లు, తెలిపారు. వీరు ఆవుల సంజీవ,తండ్రి వెంకటయ్య, వయసు 37నాగేళ్ల నాగరాజు తండ్రి రాములు,వయసు 32 ఎడ్ల వెంకటమ్మ భర్త సోమయ్య వయసు 36, ఎడ్ల పున్నమ్మ భర్త సోమయ్య వయసు 30, నాగిళ్ల దుర్గ భర్త నాగరాజు,వయసు 28 గోపగాని రాజమ్మ, భర్త ఎల్లయ్య వయసు 45, వీరు దొంగిలించిన సొత్తును రిసీవర్ చింతల పుల్లారావు తండ్రి చిన్న వెంకటయ్య వయసు 47 కులం వడ్డెర వృత్తి పాత ఇనుప సామాను కొనుగోలు షాపు గ్రామం కెతపల్లి జిల్లా నల్గొండ నుండి రికవరీ చేయబడిన 45 కేజీల కాపర్ వైర్ మరిపెడ మండలం గుండెపూడిలో దొంగిలించినటు వంటి గరుడ వాహనం సుమారు 60 కేజీలు అశ్వ వాహనం సుమారు 70 కేజీలు,ఆంజనేయ స్వామి విగ్రహం సుమారు 40 కేజీలు.ఇత్తడి గొడుగు సుమారు 10 కేజీలు.దివిటీలు సుమారు 4 కేజీలు. ఇత్తడి చెంబులు నాలుగు కేజీలు తొర్రూర్ మండలం అమ్మపురం గ్రామంలోని దేవాలయంలో గల హనుమంతుడి వాహనం సుమారు 40 కేజీలు, అశ్వ వాహనం 40 కేజీలు,నగదు 60 వేల రూపాయలు, ఆటో ట్రాలీ మహేంద్రా ఆల్ఫా ప్లస్ టీఎస్ 29 టి 0717 గల సొత్తును ఈ నిందితుల వద్దనుండి రికవరీ చేసి వీరిపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగినటువంటి పలు ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తొర్రూర్ పోలీసులు తెలిపారు.అంతేకాకుండా వీరు వృత్తిరీత్యా కూలి పనులు చేసుకుంటూ నల్గొండ జిల్లా నకిరేకల్ చుట్టుపక్కల ప్రాంతాలలో బొగ్గు లారీలను లోడింగ్ చేసేందుకు కూలి పనులకు వెళ్తుంటారని అన్నారు.కూలి పనులు దొరకని సమయంలో ప్లాస్టిక్ సామాన్లు అమ్ముడు కాళీ సీసాలు వేరుకునేందుకు వెళ్తుంటారు..300 రూపాయలు వస్తుండడంతో ఆ డబ్బులు వారికి సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ప్లాస్టిక్ సామాన్లు, బీరు సీసాలు వేరేందుకు వెళ్లే సమయంలో ఊళ్ళలో తాళం వేసి ఉన్న ఇళ్లలోని ఇత్తడి సామాన్లు, ఇనుప సామాన్లు ఏవైనా ఉంటే వీటిని దొంగలించిపోయేవారని గతంలో పలు దొంగతనాలు చేయడం వల్ల వీరి మీద నల్గొండ జిల్లా కేతిపల్లి

పిఎస్ పరిధిలో,కట్టంగూర్ పీఎస్ పరిధిలో,తుంగతుర్తి పీఎస్ పరిధిలో దొంగతనం కేసులు ఎందుకు వెళ్ళినప్పుడు వివరాలు సేకరించామని తొర్రూర్ పోలీసులు తెలిపారు. ఆ తర్వాత బయటకు వచ్చి పాత పద్ధతిని కొనసాగిస్తూ పోలీసులకు దొరికిపోతున్నామని ఆ ప్రాంతాన్ని వదిలేసి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి, మరిపెడ, తొర్రూర్ మండలాల వైపు వచ్చి పాత పద్ధతిని కొనసాగిస్తూ దొంగతనాలకు పాల్పడి సొమ్ము చూసుకుందామని గత సంవత్సరం నెల జూన్ నుండి తొర్రూర్ మండలం మాటేడు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, పెద్ద ముప్పారం వెంకటేశ్వర స్వామి ఆలయం, మరిపెడ మండలం గుండెపూడిలోని సీతారామస్వామి ఆలయం. తొర్రూర్ మండలం అమ్మపురం గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవాలయాల్లో మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ శివారు జమ్మికుంట తండాల్లోని 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ వంటి కాపర్ వైర్, దంతాలపల్లి మండలం ఈర్ శెట్టి గూడెం గ్రామంలోని ఓ ఇంట్లో ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ఆటో ట్రాలీ మహేంద్ర అల్ఫాఫస్ టీఎస్ 290717 లో వచ్చి ఈ నేరాలకు పాల్పడి ఈరోజు ఉదయం తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలో దొంగిలించిన ఇత్తడి దేవుడి వాహన విగ్రహాలను తీసుకెళ్తుండగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఈ గ్యాంగును పట్టుకొని విచారించగా వారు పైన తెలిపిన నేరాలను ఒప్పుకొనగా వారి నుండి ఈ సొత్తును స్వాధీనం చేసుకొని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తొర్రూర్ సిఐ సత్యనారాయణ తెలిపారు.ఈ గ్యాంగును పట్టుకున్న వారిలో సిఐతో పాటు ఎస్ఐ కే జగదీష్, తాహెర్ బాబా,రమేష్ తదితరులు ఉన్నారు. తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్యనారాయణ, మరిపెడ సిఐ ఎల్ రాజు ల పర్యవేక్షణలో తొర్రూర్ మరిపెడ దంతాలపల్లి ఎస్ హెచ్ ఓలు కూచిపూడి జగదీష్, బాబా,రమేష్ బాబులు సిబ్బందితో కలిసి ముఠాలు పట్టుకోవడంలో నిర్విరామంగా కృషి చేసినందుకాను వీరిని అభినందించి రివార్డులను అందించిన డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని ఆలయాల్లో మండల కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటేనే ఆధారాలతో దొంగతనాలను దొంగతనాలు నియంత్రించవచ్చని అన్ని గ్రామాల సర్పంచ్ లు ముఖ్య నాయకులు కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా దొంగల ముఠాను పట్టుకోవడంలో సీసీ కెమెరాలదే కీలక పాత్రను తెలిపారు.

# పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..

**● మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ :జనవరి 25):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తిమ్మజిపేట్,తాడూర్ మండలాల సంబందించిన పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి మాజీ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి,బి అర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్,పార్టీ నాయకులు నాగం శశిధర్ హాజరైనారు. ఈ సంద్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే కథానాయకులు కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉంది. కేసీఆర్పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంది.ఈ పరిస్థితిని పార్లమెంటు ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేక కారణాలు ఉన్నాయి. పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని మనం గట్టిగా తిప్పికొట్టలేకపోయాం. అవతలి వాళ్లు అభూత కల్పనలు,అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారు.మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారు.కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించుకోండి,అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు కూడా కలగన లేదు.అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించారు.హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టె ప్రయత్నం చేస్తో%శీ%ది,అయినా వదిలి పెట్టం కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమాంస వీడాలి.ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు. ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలి ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంట.మా పార్టీ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా వారిపై వొత్తిడి తేవాలి ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చాడు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎల రాష్ట్రస్థాయి సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 25 :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ఎల్ బి స్టేడియంలో జరిగే బూత్ లెవెల్ ఏజెంట్ సమావేశానికి , నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు,అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చెక్కుడు వంశీ కృష్ణ ఆదేశాల మేరకు,అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం రఘురాం సూచన మేరకు సమావేశానికి తరలి వెళ్ళినా అచ్చంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు %×చీఖజ% అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండీ గౌస్ పాష, రాములు నాయక్, అశోక్, మైనూదిన్, ప్రసాద్, ఇసాక్, మహేష్, చోట, ముబీన్, అరిఫ్, మునిందేర్, తిరుపతి,కిట్టు, తది తరులు.



## ఇటుక బట్టీలకు రైతుబంధు



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 25:** ఇటుక బట్టీలకు రైతుబంధు ఇస్తున్న సంఘటన మహబూబాబాద్ జిల్లాలోని ఇటుక బట్టీల నిర్వహణ భూముల సర్వే నెంబర్లు ఆధారంగా వెలుగు చూస్తుంది. మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ డివిజన్లో ఇటుక బట్టీల నిర్వహణ పర్యావరణం పై పెను ప్రభావం చూపుతోంది. మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. మహబూబాబాద్కు వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఇటుక బట్టిని ఏర్పాటు చేశారు. వీటినుంచి వచ్చే దుమ్ము ,ధూళితో మనిషి ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది. ఈ ప్రాంతంలో ఇటుక బట్టి నిర్వహణ నిమిత్తం యదేచ్ఛగా కలపను నరికి వినియోగిస్తున్నారు.చెరువుల్లోని నల్ల మట్టిని కొల్లగొట్టేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఈవైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ట్రాక్టర్లలో ఇటుక త్వరగా తరలించవచ్చనే ఉద్దేశంతో రోడ్డు పక్కనే ఇటుక బట్టి ఏర్పాటు చేశారు.ఇలా ప్రధాన రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ నుంచి దుమ్ము, ధూళి గాలిలో వ్యాపించి రోడ్లపై వెళ్లే వాహనదారులకు అసౌకర్యంగా మారుతుంది. ఇటుక బట్టి నుంచి వెలువడే దుమ్ము, ధూళి పొగ గాలిలో వ్యాపించి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.నిబంధనల ప్రకారం ప్రధాన రహదారికి 800 మీటర్ల దూరంలో ఇటుక బట్టి పెట్టాల్సి ఉన్నా, రెండు ఇటుక బట్టీలకు మధ్య దూరం కిలోమీటర్ ఉండాల్సి ఉన్నా వాటిని ఉల్లంఘించి నిర్వహిస్తున్నారు.

**కలప అక్రమ రవాణా....**

బట్టిలో ఇటుకను కాల్చడానికి పెద్ద ఎత్తున కలప అవసరం.బొగ్గు ధరలు ఎక్కువగా ఉండటంతో మడిపల్లి గ్రామ ఇటుక బట్టి నిర్వాహకులు కలపపైనే ఆధారపడుతున్నారు. నిర్వాహకులు అక్రమంగా కలపను బట్టిలకు తరలిస్తున్నారు.కూలీల ద్వారా చెట్లను నరికి వేస్తున్నారు.

**చెరువుల్లో నల్ల మట్టి తరలిస్తూ....**

ఇటుకల తయారీకి చెరువులో ఉండే నల్ల మట్టి కీలకం. వాస్తవానికి ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి ఆ మట్టిని తరలించాలి. ఈ నిబంధన మడిపల్లి గ్రామ ఇటుక బట్టీలో అమలు కావడం లేదు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీ చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ మట్టిని తవ్వితే రాయాల్టీ కింద రూ. 42 చెల్లించాల్సి ఉంటుంది. లక్ష ఇటుకలు తయారు చేస్తే రూ.6వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది.మడిపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుక బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది...

## పద్మశాలి సంఘ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 25 :** మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంఘ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం మరియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పట్టణం లోని లక్ష్మి కళ్యాణ మండపం నందు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు...



# పాఠశాలకు పూర్వ విద్యార్థుల దాతృత్వం

● రెండు లక్షల విలువ గల 50 డ్యూయల్ డెస్కులు వితరణ

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 25:** వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసిన (1977- 19778 ఎస్ ఎస్ సి బ్యాచ్) పూర్వ విద్యార్థులు 2 లక్షల విలువగల 50 డ్యూయల్ డెస్క్ లు వితరణ చేశారు. ఈ మేరకు మేరెడ్డి రవి ప్రకాష్ రెడ్డి (యూఎస్ఏ)అనే పూర్వ విద్యార్థితో పాటు గిరీష్ కుమార్ (సింగపూర్) లో స్థిరపడ్డారు. కాగా తాము చదువుకున్న పాఠశాలకు ఎలాగైనా కొంత తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థుల సౌకర్యార్థం రెండు లక్షల విలువగల బెంచీలు వితరణ చేయడం హర్షించదగ్గ విషయమని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే మెగా రెడ్డి



పాఠశాలను సందర్శించి స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, ప్రధానోపాధ్యాయురాలు తారాబాయితో కలిసి పూర్వ విద్యార్థులు అందించిన బెంచీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే పాఠశాలలో చదువుకొని ముఖ్యమంత్రి కావడం వనపర్తి నియోజకవర్గ ప్రజలకు గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన ఎటు వెళ్లినా తాను వనపర్తిలో విద్యాభ్యాసం చేశానని చెప్పుకుంటూ ఉండడం మనకందరికీ గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో జీకే పరీక్ష పోటీల నిర్వహణ

**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 25** క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ గారి ఆదేశానుసారం మండల స్థాయిలో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీకే పరీక్ష పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ గారు, కో చైర్మన్ గా పాత్లావత్ గోపాల్ నాయక్ గార్ల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జీకే పరీక్ష పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించి ఫలితాలను వెల్లడించి తరగతి వారీగా మొదటి బహుమతులు, నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాత మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంధం రాజు గారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు పెద్ది మురళి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి




సాయి ప్రసాద్, సభ్యులు అర్థం వినోద్, వాడకట్టు వినోద్, వజ్రమ్మ గారు, ధనలక్ష్మి గారు వెంకటేశ్వరరావు, సీనియర్ అద్యాపకులు పాపిశెట్టి శ్రీనివాసులు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల సదన్ చిన్నారులకు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 25 : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాల** సదన్ లో ఉన్న అనాథ చిన్నారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ... బాలసదన్ ఆశ్రమ పరిధిలోని 50 మంది బాల సదన్ చిన్నారులకు రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందనీ, చిన్నారుల చదువుకు అవసరమైన పుస్తకాలు , నోటు బుక్స్ , వైద్య సేవలలాంటివి ఏవిధమైన సహాయం అవసరమైన రెడ్ క్రాస్ ఎప్పుడు ముందు ఉంటుందని ఈ సంధ్భంగా ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. చిన్నారులు మరింత బాధ్యతతో ఇష్టపడి చదివాలని, మీరు కూడా మరింత మందికి సేవ చేసే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం లేనిటి ఫౌండేషన్ లోని వృద్ధాశ్రమం లోని వృద్దులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీధర్, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి కుమర్, రెడ్ క్రాస్ సభ్యులు అశోక్ ప్రసాద్, లోక్య నాయక్, కృష్ణ రావు, హన్మంత్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటి సభ్యురాలు ప్రసన్న, డి.సి.టి.ఓ. నీరంజన్ , సుదర్శన్ పాల్గొన్నారు.

## వీధిన పడ్డ చిరు వ్యాపారస్తులు

● శ్రీశైలం హైవేపై చిరు వ్యాపారస్తుల డబ్బల తొలగింపు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 25:** హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న చిన్న డబ్బులు వేసుకొని చిరు వ్యాపారం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నరు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు



గ్రామం లో శ్రీశైలం ప్రధాన రోడ్డు మార్గం సైడ్ భాగంలో బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను అనుసరించుకొని కొంతమంది చిరు వ్యాపారాలు కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గత వారం రోజుల క్రితం పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారంగా ప్రహరీ గోడకు అనుసరించుకొని ఉన్న అన్ని డబ్బాలను తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందుకు గ్రామపంచాయతీ సెక్రటరీ భీముడు ముందస్తుగా చిరు వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. గురువారం డబ్బులను తొలగించాలని గ్రామపంచాయతీ సెక్రటరీ చెప్పడం పట్ల ముందస్తుగా తమ తమ డబ్బులను తొలగించే ప్రయత్నంలో చిరు వ్యాపాసులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారం చేసుకుని జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులు ఫోకస్ న్యూస్ తో తమ ఆవేదనను వెళ్ళవచ్చుకున్నారు. గత పది పదిహేను సంవత్సరాల నుండి వ్యాపారం చేసుకుంటూ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ ముందుకెళు న్నామన్నారు. ఒకసారి గా డబ్బాలను తొలగించడంతో మేము వీధిన పడ్డామని ఆవేదన తో తెలిపారు.

## ఇసుక మాఫియాకు బ్రేకులేవి.?

**తిరుమలాయపాలెం,ఫోకస్ న్యూస్,జనవరి 25:** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి,ముజాహిద్ పురం ఇసుక మాఫియా కు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ రెండు గ్రామాల శివారులో ప్రవహిస్తున్న పాలేరు వాగులో టన్నులకొద్దీ ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇటు పోలీసులు,రెవెన్యూ, మైనింగ్ అధికారులకు నెల నెల మామూలు ముట్టచెబుతున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకపోయినా రాత్రి పగలు తేడా లేకుండా ప్రతిరోజు 50 పైగా ట్రిపుల ఇసుకను తరలిస్తున్నారు. కేవలం ఈ ఇసుక మాఫియాని నమ్ముకుని అడ్డదారిలో సులభతరంగా డబ్బు సంపాదించడం కొరకే అక్రమదారులు ట్రాక్టర్లు తీసుకొని ఎటువంటి నెంబర్ ప్లేట్ లేకుండా, లైసెన్సు లేకుండా మైనర్లు సైతం ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారంటే ఇసుక దందా ఏ స్థాయిలో కాసుల వర్షం కురిపిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**గ్రామాల్లో, నిర్మానుష్య ప్రదేశాల్లో ఇసుకడంపులు**

నవంబర్ నెల నుంచి వర్షాలు ఉధృతంగా పడే వరకు ఇసుకను ఎప్పటికప్పుడు పాలేరు వాగు నుంచి తరలించి గ్రామాలలోని ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రదేశాలలో డంపు చేసుకోవడంపై ఇసుక మాఫియా దృష్టి పెట్టింది. ప్రతిరోజు ముజాహిద్ పురం నుంచి ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇసుక నిలువలపై రెవెన్యూ ఆఫీసర్ ల నుంచి గాని మైనింగ్ అధికారుల నుంచి గాని ఎలాంటి సమాధానం లేదు.

## మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో వసతులు కల్పించాలి



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 25:** మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో వీల్ చైర్లు సరిపడా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ యువజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సమరద్ కు వినతి పత్రం ఇచ్చి అనంతరం వారు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో వీల్ల చైర్లు సరిపడా లేకపోవడం వల్ల రోగులను చేతుల్లో ఎత్తుకొని పోవాల్సిన పరిస్థితి ఉందని,ఉన్న వీల్ చైర్ లను హాస్పిటల్ అవసరాలకే ఉపయోగిస్తున్నారే తప్ప, రోగులకు ఉపయోగించడం లేదని వాపోయారు. హాస్పటల్లో మంచినీటి సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బయట నుండి నీళ్లు కొనుక్కునే పరిస్థితి నెలకొంది అని, హాస్పిటల్ కి వచ్చే గేటు దగ్గర నుండి రోడ్లు గుంతల మయం ఉండడం వల్ల గర్భిణీ స్త్రీలు,రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, వెంటనే ఆ రోడ్ల గుంతల మయం లేకుండా చేయాలని నీటి వసతిని కూడా కల్పించి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సామాజిక కార్యకర్త చేగొండి మురళి యాదవ్, జ్వాల వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ వేడుకకు హాజరైన గురుప్రసాద్

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 25:** మధిర పట్టణంలో నూతనంగా నిర్మించిన స్థానిక పోలీస్ కానిస్టేబుల్ కోట ధర్మ గృహ ప్రవేశానికి తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు



కొత్తపల్లి గురుప్రసాద్ హాజరై,, ధర్మా దంపతుల కు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భం గా వారి పిల్లలకు నూతన వస్త్రధారణ పురస్కరించుకొని వారిని దీవించారు, ఈ కార్యక్రమంలో జిల్లా యంఈఎఫ్ నాయకులు కోట ఆది, జిల్లా విద్యార్థిసంఘ నాయకులు వేల్పుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# టీవైజెఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 25 :** టీ.వై.జె.ఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా బంధన కంటిశంకర్, ఉపాధ్యక్షులు పుట్టల మధు, ప్రధానకార్యదర్శి గా పుట్టల వీరయ్య, ప్రచారకమిటి చైర్మన్ గా జడ సైదులు యాదవ్, టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్, రాష్ట్ర కోశాధికారి మమత సూచన మేరకు నల్లగొండ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా బంధన గంటి శంకరును, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పుట్టల వీరయ్య, ఉపాధ్యక్షులుగా పుట్టల మధు, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గా జడ సైదులు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా గుడుగుంట్ల శ్రవణ్ కుమార్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగా రాచూరి నాగేష్, డివిజన్



ప్రధానకార్యదర్శి గుడుగుంట్ల శ్రావణ్ కూమర్, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులుగా బొంగర్ల సైదులు, వేములపల్లి మండల అధ్యక్షులుగా దైద వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి గా మెరుగు నర్సయ్య, మాడుగులపల్లి మండల అధ్యక్షులు గా గుడుగుంట్ల శ్రీనివాస్ ని ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ టి.వై.జె.ఎఫ్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

# కవితల్లో సామాజికత ప్రతిఫలించాలి...

- తెరవే రాష్ట్ర కౌన్సిలర్ నల్లెల్ల రాజయ్య...

**హనుమకొండ(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 25:** తెలంగాణ రచయితల వేదిక అధ్వర్యం లో వేదిక అధ్యక్షులు సాధు మహేందర్ అధ్యక్షతన గురువారం సాయంత్రం పున్నామి నాటి ముచ్చట్లు కవి సమ్మేళనం హన్మకొండ బాలసముద్రం -జయశంకర్ పార్కులో జరిగింది. ఈ కవి సమ్మేళనానికి తెరవే రాష్ట్ర కౌన్సిలర్ మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్లెల్ల రాజయ్య కార్యక్రమం ప్రారంభిస్తూ నెలకొక సారి పౌర్ణమి రోజున పున్నమి నాటి ముచ్చట్లు పేర కవులను కలపడం కవిత్వం చదువుకోవడం మంచి సాంప్రదాయమని అభివర్ణించారు. తెరవే హన్మకొండ జిల్లా శాఖను అభినందించారు. ప్రధానంగ కవుల కవిత్వంలో సామాజికత ప్రతిఫలించాలని అప్పుడే తాము రాసిన కవితలకు సార్ధకత లభిస్తుందన్నారు. నేటి చాలా మంది కవులు పదవుల కోసం తమ సాహిత్యాన్ని ఫణంగ పెట్టడం సిగ్గు చేటన్నారు.కవి కష్ట జీవికి ఇరువైపులుండి తమ కవిత్వ సేద్యం




చేయాలన్నారు. అనంతరం కవులు రామ బ్రహ్మాచారి,నక్క కుమార స్వామి ,పాల కుమార స్వామి ,మల్లికార్జున్ ,ప్రసూన ,నల్లెల్ల రాజయ్య,నిధి బ్రహ్మ చారి,సాధు మహేందర్ ,బూర బిక్షపతి తదితరులు తమ కవిత్వాన్ని రాగ యుక్తంగా చదివి పున్నమి వెలుగులు పంచారన్నారు..

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాలకు వేలంపాట

- ఆదాయం రూ. 3 లక్షల 23 వేల 980
- నాగర్ కర్నూల్ ఎక్సైజ్ సూపర్నెంట్ ఫయాజుద్దీన్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 25:** గత రెండు నెలల నుండి ఎక్సైజ్ శాఖ వారికి అక్రమంగా తరలిస్తున్న నాటు సారా, బెల్లం, పట్టికతో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్ వేలంపాట నిర్వహించడం జరి గింది. అచ్చంపేట పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు గురువారం బహి రంగంగా వేలంపాట నిర్వహిం



చారు. ఈ కార్యక్రమానికి నాగర్కర్నూల్ ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ ఫయాజుద్దీన్ హాజరయ్యారు. వేలంపాటలో పలువురు ద్విచక్ర వాహనాలను దక్కించుకోవడం జరిగింది. వచ్చిన ఆదాయం రూ. 3 లక్షల 23 వేల 980 రావడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఆప్కారి వారు 2 లక్షల 45 వేల రూపాయలకు నిర్వహించడం జరిగింది. అందుకుగాను జీఎస్టీ రూ.39,480 కాగా, మొత్తం 3 లక్షల 23 వేల 980 ప్రభుత్వానికి ఆదాయం చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణయ్య, ఎస్సైలు బాలరాజ్, సతీష్ కుమార్, ఆప్కారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

- ప్రతిజ్ఞ చేయించిన తాసిల్దార్ అన్నిశెట్టి పూన్నం చందర్, ఎంపీడీవో అశోక్

**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 25:** మండల పరిధిలో,నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బోనకల్ పంచాయతీ ఆఫీస్ సర్కిల్ వరకు ప్రభుత్వ జూనియర్, కళాశాల, విద్యార్థులతో బారి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో , తాసిల్దార్ పూనం చందర్, ఎంపీడీవో అశోక్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ నళిని, మండల ఆర్ ఐ లక్ష్మణ్. ఏ ఈ ఓ లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి కోల్పోయి బలవర్మణానికి పాల్పడిన ఆటోడ్రైవర్

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 25 :** మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్‌కు చెందిన నన్నెపంగ మహేష్ (వయస్సు 22 సంవత్సరాలు) చిల్లే పల్లి టోల్ గేట్ సమీపంలో గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే విధంగా ఆటోడ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్న అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన ఏకుల ఉపేందర్ (వయస్సు 24 సంవత్సరాలు) కాంగ్రెస్ ప్రభుత్వం



అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల ఉపాధి కోల్పోయి ఆర్థికపరమైన ఇబ్బందులు. ఆటో ఫైనాన్స్ వారి వేధింపులు తట్టుకోలేక గత రాత్రి బలవర్మణానికి పాల్పడ్డాడు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా సమాచారం అందుకున్న మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని మృతదేహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు... అనంతరం 5 లక్షల ప్రమాద భీమాను ఎక్స్ గ్రేషియా కింద చెల్లించి ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రభుత్వాన్ని కోరారు.. వారి వెంట అడవిదేవులపల్లీ ఎం.పీ.పీ దనవత్ బాలాజీ నాయక్, బి.అర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఉబ్బపల్లీ మధుసూధన్, సర్పంచ్ పెరుమళ్ళ శ్రీనివాస్, కుర్ర పకిరా, ఆటో యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మొహమ్మద్ నాజర్ ఆలి మీర్జా, మహమూద్, పర్వేజ్, హనుమయ్య, మహేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకుడ్ని డీ కొట్టి మెరుపు వేగంతో వెళ్లిన కారు

- గాయాలతో బయటపడ్డ యువకుడు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 25:** బోనకల్ మండలంలో ని కలకోట బస్టాండ్ సెంటర్ లో గురువారం మధ్యాహ్నం సుమారు 3 గంటల 4 నిముషాల సమయంలో మధిర నుండి వైరా వైపు అజాగ్రత్తగా అతివేగముతో వెళుతున్న తెల్లని సఫారీ కారు కలకోట బస్టాండ్ లో బైక్ పై రోడ్డు దాటుతున్న యంగల కౌశిక్ విజయ్ కుమార్ (చిన్ను)(20)బైక్ ను అతి వేగముగా డీ కొట్టి మెరుపు వేగంతో వెళ్ళిపోయిన కారు గాయాలతో బయటపడ్డ యువకుడు కాగా ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం కారులో నలుగురు యువకులు బాటిల్ లు చేతపట్టుకొని నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తున్నారని స్థానికులు బైక్ లపై వెంబడించిన ఆపకుండా వెళ్లారని, ఇటువంటి అకతాయిల భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు.